## ఆపరేషన్ సిందూర్ అయిపోలేదు!



- పాక్ దాడులకు గట్టిగా జవాబిస్తాం
- భారత దాడుల్లో 100 మంది ఉగ్రవాదులు హతం: రాజ్‌నాథ్
- ప్రభుత్వానికి అన్ని పార్టీల మద్దతు
- దాడికొస్తే ఖబడ్దార్: జైశంకర్

› 5


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA






జై జవాన్ జయహో భారత్


శుక్రవారం FRIDAY 9.5.2025 | ద్వాదశి

శుక్రవారం, సూర్యోదయం: 5-46, సూర్యాస్తమయం: 6-39. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి పగలు 2-56 వరకు. నక్షత్రం: హస్త రాత్రి 12-09 వరకు. వర్జ్యం: ఉదయం 6-33 నుంచి ఉదయం 8-21 వరకు. రాహుకాలం: ఉదయం 10-36 నుంచి పగలు 12-12 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-21 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-38 నుంచి పగలు 1-29 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-23 నుంచి రాత్రి 7-11 వరకు.

హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4

సంపుటి (Volume): 14 | సంచిక (Issue): 334 | వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# భారత్‌కు రక్షణగా సుదర్శన చక్రం.. పాక్ యుద్ధ విమానాలు, మిసైళ్లు ధ్వంసం

## లాహోర్ టు పెషావర్..

- పాకిస్థాన్ దుస్సాహసం.. 15 నగరాలపై టార్గెట్.. రెండు విడతలుగా డ్రోన్లు, క్షిపణులతో దాడికి యత్నం
- మిసైళ్లను గాల్లోనే పేల్చిపారేసిన ఇండియన్ ఐరన్‌డోమ్.. లాహోర్ గగనతల రక్షణ వ్యవస్థ కకావికలం
- చిమ్మచీకట్లోనూ పాక్ డ్రోన్లను ఏరి ఏరి వేటాడిన భారత సైన్యం.. అర్ధరాత్రి చుక్కలు చూపించిన ఆర్మీ

## పాకిస్థాన్.. లాక్‌డౌన్?

# భారత్ ప్రహార్

- పాక్ ప్రధాని ఇంటి వద్ద భారీ పేలుడు
- బంకర్‌లోకి షాబాజ్ షరీఫ్ తరలింపు
- క్షిపణుల దాడితో దద్దరిల్లిన పాక్ నగరాలు
- 3 పాక్ ఫైటర్ జెట్ల కూల్చివేత
- బందీగా చిక్కిన ఎఫ్-16 పైలట్



## త్రివిధ దళాల ముప్పేట దాడి

నేవీ ఉగ్రరూపం.. 26 యుద్ధనౌకల మోహరింపు


అమెరికా మాటలు వినకుండా, తన శక్తి సామర్థ్యాలు తెలుసుకోకుండా, భారత హెచ్చరికలను పట్టించుకోకుండా దుస్సాహసానికి దిగిన పాక్‌కు వెన్నువిరిగినంత పనైంది. బుధవారం రాత్రి నుంచి గురువారం రాత్రి దాకా రెండు సార్లు భారత్‌పై దాడి చేయడానికి ప్రయత్నిస్తే రెండు సార్లూ శృంగభంగమైంది. పాక్‌కు చెందిన మూడు యుద్ధ విమానాలను, పదుల సంఖ్యలో మిసైళ్లను, వందలాది డ్రోన్లను భారత్ ధ్వంసం చేసింది. ఎఫ్-16 విమానం పైలట్‌ను బందీగా పట్టుకున్నది. అంతే కాదు భారత త్రివిధ దళాలు పాక్‌పై ముప్పేట దాడికి దిగాయి. దీంతో పాక్ కకావికలమైపోతున్నది.

- ఆపరేషన్ సిందూర్‌లో మసూద్ అజహర్ సోదరుడు రవూఫ్ హతం
- జమ్ము, పఠాన్‌కోట్, ఉధంపూర్ ఎయిర్ బేస్‌లపై పాక్ గురి
- సమర్థంగా తిప్పికొట్టిన భారత సైన్యం
- గంటన్నర వ్యవధిలోనే పీచేముడ్
- లాహోర్, సియాల్‌కోట్‌లో భారత సైన్యం ప్రతీకార దాడులు
- భారత్ దెబ్బకు లాహోర్ ఉక్కిరిబిక్కిరి
- దాంతో పాటు 12 పాక్ నగరాల్లో గగనతల రక్షణ వ్యవస్థ వినాశనం
- నిలువలేకపోయిన చైనాకు చెందిన హెచ్‌క్యూ-9, 16 డిఫెన్స్ సిస్టమ్
- పాక్‌కు చెందిన ఎఫ్-16, రెండు జేఎఫ్-17 ఫైటర్ జెట్లు కూల్చివేత
- రావల్పిండి స్టేడియంపై డ్రోన్ దాడి
- సరిహద్దుల్లో భీకరంగా కాల్పులు
- పలు పాక్ సైనిక పోస్టులు పేల్చివేత
- అర్ధరాత్రి ప్రధాని మోదీ కీలక భేటీ



## సంక్షోభంలో..

- ప్రధాని షాబాజ్‌కు అమెరికా విదేశాంగ మంత్రి ఫోన్
- హుటాహుటిన పాక్‌కు వస్తున్న సౌదీ విదేశాంగ మంత్రి
- రాయబారానికి రెడీ: ట్రంప్
- ఉగ్రవాదంపై చర్యలు తీసుకునే హక్కు భారత్‌కు ఉంది: ఈయూ



## దేవుడా.. మమ్మల్ని నువ్వే కాపాడాలి!

- మేము అనేక పాపాలు చేశాం
- పాక్ పార్లమెంట్‌లో ఎంపీ రోదన

# శత్రువుకు ముచ్చెమటలే!

బుధవారం రాత్రి..

## మన సైన్యం దెబ్బకు ముక్కలైన క్షిపణులు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): 'కుక్క తోక వంకర' అన్నట్టు పాకిస్థాన్ బుద్ధి ఏ మాత్రం మారడంలేదు. ఉగ్రమూకలకు ఆశ్రయం ఇవ్వడమే కాకుండా భారత్‌పై వారిని ఎగదోయడమే నిత్య కృత్యంగా పెట్టుకొన్న దాయాదికి 'ఆపరేషన్ సిందూర్'తో భారత సైన్యం తగిన బుద్ధి చెప్పింది. అయినప్పటికీ, తన వైఖరిని మార్చుకోని పాక్.. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారత్‌ను దొంగ దెబ్బ తీయాలనుకొన్నది. ఇందులో భాగంగా దేశంలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లోని 15 కీలక నగరాలపై డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించింది. అయితే, దుష్ట సంహారం కోసం అలనాడు శ్రీమహావిష్ణువు సుదర్శన చక్రాన్ని వాడినట్టే.. మళ్లీ ఇప్పుడు పాక్ దాడులను తిప్పికొట్టడానికి భారత రక్షణ దళం ఎస్-400 'సుదర్శన చక్ర' ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను వినియోగించింది. దీంతో పాక్ డ్రోన్లు, క్షిపణులు ...మిగతా 2లో

గురువారం తెల్లవారుజామున..

## దద్దరిల్లిన లాహోర్ ఎయిర్‌పోర్టు బంద్

(స్పెషల్ టాస్క్ బ్యూరో)


హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): 'ఆపరేషన్ సిందూర్'కు కొనసాగింపుగా భారత త్రివిధ దళాలు చేస్తున్న ప్రతీకార దాడులతో పాకిస్థాన్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో బుధవారం అర్ధరాత్రిపూట దొంగ దెబ్బ తీయాలనుకొన్న దాయాదికి 'సుదర్శన చక్ర'తో గట్టిగా బుద్ధి చెప్పిన భారత సైన్యం.. పాక్ భద్రతకు ఆయువు పట్టైన లాహోర్‌పై ప్రహార్‌ను ప్రకటించింది. గురువారం ఉదయం ముప్పేట దాడులతో లాహోర్ గగనతల రక్షణ వ్యవస్థను తుత్తునియలు చేసింది. ఈ మేరకు గురువారం పీఐబీ, రక్షణ, విదేశాంగ శాఖ ధ్రువీకరించాయి.భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో చావుదెబ్బ తిన్న పాక్ తీవ్ర ప్రతీకారేచ్ఛతో రగిలిపోయింది. ఈ క్రమంలోనే ఉత్తర, పశ్చిమ భారత్‌లోని 15 నగరాల్లో ఉన్న సైనిక స్థావరాలను పేల్చేయాలని బుధవారం అర్ధరాత్రి కుటిల యత్నాలకు ...మిగతా 2లో

గురువారం రాత్రి

## చిమ్మ చీకట్లో చీల్చి చెండాడుతూ...

న్యూఢిల్లీ, మే 8: పాకిస్థాన్ రెండోమారు గురువారం సాయంత్రం భారత్‌పై దుస్సాహసానికి ఒడిగట్టింది. రాత్రి 9.00 గంటల అనంతరం జమ్ముతోపాటు సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్‌లతో దాడులకు తెగబడింది. సరిహద్దు ఆవలి నుంచి పలు క్షిపణులను ప్రయోగించింది. అయితే వెంటనే స్పందించిన భారత సైన్యం దీటుగా జవాబు చెప్పింది. పాక్ ప్రయోగించిన దాదాపు అన్ని డ్రోన్లను కూల్చివేసింది. ఎస్-400 రక్షణ వ్యవస్థతో క్షిపణులను గగనతలంలోనే అడ్డుకొని ధ్వంసం చేసింది. ఒక ఎఫ్-16, రెండు జేఎఫ్-17 యుద్ధ విమానాలను కూల్చివేసింది. పాకిస్థాన్‌కు చెందిన గగనతల హెచ్చరిక, నియంత్రణ వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. దీంతో గంటన్నర వ్యవధిలోనే పాక్ తోకముడిచింది. పాక్ దాడిని విజయవంతంగా తిప్పికొట్టామని, భారత్‌కు ఎటువంటి నష్టం జరుగలేదని సైనిక దళాలు ప్రకటించాయి. కొద్దిసేపు సహనం ప్రదర్శించిన భారత్ ఆ తరువాత పాక్‌లోని లాహోర్, సియాల్‌కోట్‌పై దాడికి దిగింది. పాక్ ఆకస్మిక సైనిక చర్యతో భారత్ ముందుజాగ్రత్త చర్యగా పంజాబ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్‌లోని పలు ప్రాంతాలలో బ్లాక్‌అవుట్ ప్రకటించింది. ధర్మశాలలో జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌ను అర్ధాంతరంగా రద్దు చేసిన అధికారులు, స్టేడియంలోని ప్రేక్షకులను వెంటనే ఖాళీచేసి వెళ్లిపోవాలని సూచించారు. పెరిగిన ఉద్రిక్తతల నేపథ్యంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ త్రివిధ దళాధిపతులతో సమావేశమయ్యారు. మరో వైపు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ హుటాహుటిన ప్రధాని ఇంటికి బయలుదేరారు. ఈసారి పశ్చిమ ...మిగతా 2లో

గురువారం అర్ధరాత్రి దాటాక..




## పాకిస్థాన్ భీతావహం

- లాహోర్, సియాల్‌కోట్, పెషావర్, రావల్పిండి, ఇస్లామాబాద్, క్వెట్టాలపై గురిపెట్టిన త్రివిధ దళాలు
- కరాచీ పోర్టులో పెను విస్ఫోటం.. విధ్వంసం
- భారత యుద్ధనౌక ఐఎన్ఎస్ విక్రాంత్ విశ్వరూపం
- బలూచ్ విమోచన సైన్యం చేతికి చిక్కిన క్వెట్టా
- జెండాలు ఎగరవేత.. పాక్ ఆర్మీ పలాయనం

న్యూఢిల్లీ, మే 8: దుస్సాహసంతో కాలుదువ్విన పాకిస్థాన్‌కు భారత్ గట్టి గుణపాఠం చెప్తున్నది. పాక్ సైన్యం జరిపిన ఆకస్మిక దాడులను సమర్థవంతంగా తిప్పికొడ్తున్న భారత్.. ఆపరేషన్ సిందూర్‌ను మరింత ముందుకు తీసుకెళ్తున్నది. ప్రతీకారంగా ఎదురుదాడి మొదలు పెట్టిన భారత్ వరుసగా జరుపుతున్న ఎదురుదాడులతో దాయాది దేశం బెంబేలెత్తింది. పెషావర్ నుంచి లాహోర్ వరకు దాదాపు అన్ని ప్రధాన నగరాలపై భారత్ ప్రహార్‌కు దిగింది. పలు నగరాలు బాంబుల మోతతో దద్దరిల్లాయి. వరుస దాడులతో దిక్కుతోచని స్థితిలో పడిన పాక్ ప్రభుత్వం దేశమంతటా లాక్‌డౌన్‌ను ప్రకటించింది. అంతకుముందే పాక్ గగనతల ...మిగతా 4లో

## నత్తనడకన విచారణ

బాసర వేదపాఠశాల ఘటనలో 50 రోజులైనా లేని పురోగతి › 8


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 70 | 135 | 228 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 157 | 259 |

Conditions Apply

Issued in the interest of consumers





## సైన్యానికి సంఘీభావంగా..

పహల్గాం దురాగతానికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రజల నుంచి సంఘీభావం వ్యక్తమవుతున్నది. హైదరాబాద్‌లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. సీఎం రేవంత్, మంత్రులు, సైనికాధికారులు, రిటైర్డ్ జవాన్లు సైన్యానికి మద్దతుగా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

## నా రక్తమూ మరుగుతున్నది



- త్రివిధ దళాలు ఒకేసారి దాడి చేస్తేనే మనకు నష్టం తక్కువ
- పహల్గాం చర్యకు పాక్ మూల్యం చెల్లించక తప్పదు
- తెలుగువాళ్లు సైన్యంలో చేరేందుకు ముందుండాలి
- నమస్తే తెలంగాణతో 1965 వార్ కెప్టెన్ పాండురంగారెడ్డి

› 3

## 8 మంది నక్సల్స్ ఎన్‌కౌంటర్!

- ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు
- మృతుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న › 9

## ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్ల మృతి

కర్రెగుట్ట కూంబింగ్‌లో పేలిన మందుపాతర › 9